కలెక్టర్ ఆదేశించినా స్పందించరా..?

• కోస్గిలో పడకేసిన పారిశుధ్యం • పట్టించుకోని మున్సిపల్ అధికారులు

బ్రాహ్మణవీధిలో పర్యటిస్తున్న కలెక్టర్(ఫైల్)

మద్దూర్ (కోస్గి), సెప్టెంబర్ 11 : కోస్గి పట్టణంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ముఖ్యంగా పట్టణంలోని బ్రాహ్మణ కాలనీలో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నది. ఈ విషయాన్ని ఈనెలలోనే కోస్గి పర్యటనకు వచ్చిన కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు బీఆర్ఎస్ నాయకులు ఆందోళన సందర్భంగా వివరించగా ఆమె కళ్లారా చూసింది. స్పందించిన కలెక్టర్ వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని, తాగునీటి సమస్య రాకుండా బోరుకు మోటరు ఏర్పాటు చేయాలని, రోడ్డు పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. కానీ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు మున్సిపల్ అధికారుల్లో చలనం రావడంలేదు. దీంతో కోస్గి పట్టణ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కలుస్తున్నా ఆ.. చేస్తాంలే అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు కానీ.. పనులు మాత్రం చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్యం, తాగునీటి సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గుణాత్మక విద్యపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట, సెప్టెంబర్ 11: కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యార్థులకు అందాల్సిన గుణాత్మక విద్యపై జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఏఎంవో రామచంద్రాచారి, డీఆర్వీలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతఏడు డీఆర్వీల ద్వారా చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించి, జిల్లాలో నిర్వహిస్తున్న నిలువురాళ్ల మ్యాగ్జిన్‌ను అభినందించారు. కార్యక్రమంలో డీఆర్వీలు నరేందర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ గణనాథుడి నిమజ్జనం పూర్తి

నారాయణపేట, సెప్టెంబర్ 11 : నారాయణపేట కలెక్టరేట్‌లో వినాయక చవితి రోజు ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడిని బుధవారం అధికారులు నిమజ్జనం చేశారు. గత ఐదు రోజులుగా కలెక్టరేట్‌లో మట్టివినాయక విగ్రహానికి కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బుధవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ మట్టి వినాయకుడికి పూజలు చేశారు. లడ్డూను కలెక్టరేట్ ఏవో జయసుధ, సర్వేయర్ మల్లేశ్‌కు అందజేశారు.

బ్రాహ్మణవీధిలోపేరుకుపోయిన మురికిగుంత

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి

ఎస్పీని సన్మానిస్తున్న యువకులు

• పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

ధన్వాడ/మరికల్, సెప్టెంబర్ 11 : శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా నిమజ్జన ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకోవాలని కోరారు. అంతకుముందు కుర్వగేరి, ఎన్‌టీఆర్ కాలనీ, సంతబజార్, కంచుకోటవీధి, లక్ష్మీగడ్డ తదితర ప్రాంతాల్లో వినాయకులకు ప్రత్యేకపూజలు చేశారు. ఆయనవెంట మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సైరమేశ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మరికల్‌లో ఎస్సైమురళి కూడా వినాయక మండపాలను పరిశీలించి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీహరి

మరికల్, సెప్టెంబర్ 11 : మండలంలోని జిన్నారం ప్రభుత్వ పాఠశాలను బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనిఖీ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అయితే పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరగా నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆయనవెంట నాయకులు చెన్నయ్య, సూర్య మోహన్ ఉన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శిక్షణ కలెక్టర్

• ట్రైనీ కలెక్టర్ గరీమా నరోలి

మక్తల్, సెప్టెంబర్ 11 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శిక్షణ కలెక్టర్ గరీమానరోలి అన్నారు. బుధవారం మండలంలోని కర్నె గ్రామంలో సబ్ జూనియర్ ఖోఖో జిల్లా స్థాయి బాలికల ఎంపిక పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మల్లేశ్వరి, చైత్ర,హారికలు సైకిల్‌పోటీల్లో సౌత్‌జోన్ జాతీయస్థాయికి ఎంపికయిందని, వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, రూప, డీఈవో అబ్దుల్‌ఘని, సెక్టోరియల్ అధికారి శ్రీనివాసులు, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గోపాలం, పీడీ వెంకటేష్‌లతో పాల్గొన్నారు.

పాఠశాలను మరోచోటికి మార్చాలి

మాగనూరు, కృష్ణ 11 : పాఠశాలను మరోచోటకు మార్చాలని ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకొని పెచ్చులూడి పడుతుండడంతో విషయం తెలుసుకున్న ట్రైనీ కలెక్టర్, డీఈవో అబ్దుల్ ఘనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల గదులను పరిశీలించారు. మాగనూరు, కృష్ణ మండలకేంద్రంలో ఉండే ప్రాథమిక పాఠశాలలకు ఒకటో డీఈవో కోడ్ ఉండడంతో మాగనూరులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అటెండర్ జీతం ఆగిపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని డీఈవో, ట్రైన్‌కలెక్టర్ దృష్టికి మాగనూరు అటెండర్‌సిబ్బంది తీసుకెళ్లారు. ఈ విషయం నాదృష్టికి వచ్చిందని త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

షీటీమ్స్‌ను ఏర్పాటు చేయాలని ఎస్సైకి వినతి

వినతిపత్రం అందజేస్తున్న బీఎస్ఎస్ నాయకులు

నవాబ్‌పేట, సెప్టెంబర్11 : మండలంలోని విద్యార్థినులు, మహిళల భద్రత కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో షీటీమ్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ సామాజిక సమితి నాయకులు బుధవారం స్థానిక ఎస్సై విక్రమ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి జిల్లా కేంద్రం తోపాటు, నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల గ్రామాలకు కళాశాల, పాఠశాలలకు బాలికలు వెళ్తుంటారని పేర్కొన్నారు. నవాబ్‌పేటలో బస్సులు, ఆటోల కోసం విద్యార్థినులు వేచి ఉన్న సమయంలో కొంతమంది ఆకతాయిలు వారిని వేధిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరామ్ నరేశ్, రామకృష్ణ, రాజు, యాదగిరి, రమేశ్, భాను, రజినీకాంత్, దస్తగిరి పాల్గొన్నారు.

అమరుల సేవలు మరువలేనివి

• కలెక్టర్ విజయేందిర బోయి
• అటవీ అమరులకు నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

అటవీ అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, అటవీశాఖ అధికారులు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 11 : అటవీ సంపద పరిరక్షణ కోసం పనిచేస్తూ అమరులైన అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల స్తూపం వద్ద స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ సంరక్షణలో ప్రాణాలర్పించిన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని గుర్తుచేశారు. అటవీ సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23మంది అటవీ అధికారులు, సిబ్బంది అమరులైతే, అటవీసంపద అయిన కలప అక్రమరవాణా జరగకుండా నిరోధించే క్రమంలో వారు ప్రాణాలు అర్పించారన్నారు. ప్రతిఒక్కరూ చెట్టును రక్షించుకోవాలని, జిల్లాలో అటవీ శాతం తక్కువ ఉందని, చెట్లను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అడవులను అటవీసంపదను సంరక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన అటవీ అమరవీరుల స్మరిస్తూ, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతిఒక్కరూమొక్కలను నాటాలని, అడవులను నమ్ముకొని బతుకుతున్న చెంచులు, లంబాడాలు ఇతరులు జీవనోపాధికి ఎటువంటి భంగం కలగకుండా అడవులను సంరక్షించుకోవాలన్నారు. ముందుతరాలవారికి అడవులను కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరు విద్యార్థులు, యువతకు అర్థమయ్యేలా అటవీశాఖ తరఫున ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు అక్రమకట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని, అలాగే అటవీ సంపద కాపాడుకునే విషయంలో ఎవరైనా అడ్డువస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణతోపాటు వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాంబు డిస్పోసల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

మద్దూర్ (కోస్గి) , సెప్టెంబర్ 11 : ఎస్పీ యోగేశ్‌గౌతం ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో బాంబు డిస్పోజ బుల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

మక్తల్, సెప్టెంబర్ 11 : మక్తల్ బీమా, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాల దగ్గర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డీవీ చారి మాట్లాడుతూ చెట్లతోనే మానవ జీవితానికి మనుగడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్‌రెడ్డి, అంజన్‌ప్రసాద్, కొండయ్య, చంద్రకాంత్ గౌడ్, రమేశ్‌రావు, శ్రీనివాస్, జైపాల్ యాదవ్, కర్నె స్వామి తదితరులు పాల్గొన్నారు.

రిలేనిరాహార దీక్ష విరమణ

మక్తల్, సెప్టెంబర్11 : మండలంలోని కట్రెపల్లి రోడ్డు బాగు చేయాలని కోరుతూ మంగళవారం నుంచి తాసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను కాట్రెపల్లి, రుద్రసముద్రం, దండు గ్రామస్తులు చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాసీల్దార్ సతీశ్‌కుమార్, ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి బుధవారం దీక్షాస్థలంలో రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 15 రోజుల్లో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. కార్యక్రమంలో తిరుపతి, నర్సింహులు, మద్దిలేటి, వెంకటేశ్, మారెప్ప, రాయప్ప పాల్గొన్నారు.

పాఠశాలకు ఎదుట దుకాణాలు తొలగించాలి

మాగనూరు, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఎదుట ఉన్న దుకాణాలు తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ, మండల అధ్యక్షుడు సాకేత్ బుధవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల వద్ద అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేశారన్నారు. దీంతో స్కూల్‌లోఉన్న పిల్లలకు నేషనల్ హైవేరోడ్డుపై వచ్చే వాహనాలకు కనబడక పోవడం ద్వారా అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. వెంటనే తొలగించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు చేస్తామన్నారు.

సమగ్ర సమాచారాన్ని అందజేయాలి

నవాబ్‌పేట, సెప్టెంబర్ 11 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల సమగ్ర సమాచారాన్ని సత్వరమే అందజేయాలని ఎంఈవో రాజునాయక్ హెచ్ఎంలకు సూచించారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు యూడైస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలల్లోని సమగ్ర సమాచారాన్ని త్వరగా ఎమ్మార్సీకి అందజేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, జీహెచ్ఎంలు నాగ్యానాయక్, దశరథ్‌నాయక్, సీఆర్పీ జనార్దన్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో రాజునాయక్

నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

జడ్చర్ల, సెప్టెంబర్ 11 : వినాయకుల నిమజ్జనం కోసం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల చెరువు వద్ద ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. అయితే నాగసాల గ్రామ చెరువులో వినాయకుల నిమజ్జనం చేయరాదని గ్రామస్తులు అభ్యంతరం తెలుపడంతో ఎమ్మెల్యే తోపాటు అధికారులు గ్రామస్తులతో మాట్లాడి నిమజ్జనానికి ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. చెరువు దగ్గరకు వాహనాలు వెళ్లేందుకు వీలుగా మట్టి పోసి చదును చేయిస్తున్నారు. అదేవిధంగా నిమజ్జనం చేసే చెరువువద్ద బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పనులను పరిశీలిస్తున్న సీఐ ఆదిరెడ్డి

గంగమ్మ ఒడికి గణపయ్య

పాలమూరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎస్పీ

బాలానగర్, సెప్టెంబరు 11 : బాలానగర్‌లోని రింగురోడ్డులో ప్రతిష్ఠించిన వినాయకుడిని బుధవారం నిమజ్జనానికి తరలించారు. లగాన్‌యాత్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఉట్లు కొట్టి అనంతరం భాజాభజంత్రీల మధ్య నిమజ్జనానికి తరలించారు.

మరికల్‌లో..

మరికల్, సెప్టెంబర్ 11 : మండలకేంద్రంలో వివిధ కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకులను బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువత పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి నృత్యాలు చేస్తూ గణపయ్యకు వీడ్కోలుపలికారు. పీస్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థుల వినాయకుడి వేషధారణ ఎంతో ఆకట్టుకున్నది.

నిత్య పూజలందుకుంటున్న వినాయకుడు

భూత్పూర్, సెప్టెంబర్ 11 : ప్రతిష్ఠించిన వినాయకులు నిత్య పూజలు అందుకుంటున్నారు. రాత్రిసమయంలో మహిళలు బొడ్డెమ్మలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నవాబుపేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్11 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులు ఘనంగా పూజలందుకుంటున్నారు. ప్రతిరోజూ సాయంత్రం మంటపాలవద్ద గ్రామస్తులు, మహిళలు, పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించాలి

మిడ్జిల్, సెప్టెంబర్ 11 : వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని జడ్పర్ల సీఐ నాగార్జున్ అన్నారు. బుధవారం మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలకు చెందిన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

మూసాపేటలో నిమజ్జనం..

మూసాపేట, సెప్టెంబర్ 11 : ఐదురోజులుగా కనుల పండువగా వినాయక ఉత్సవాలు జరిగాయి. బుధవారం మండలకేంద్రంతోపాటు, ఆయా గ్రామాల్లోని వినాయకుల ప్రతిమలను భజనలు, బొడ్డెమ్మలు, యువకులనృత్యాల మధ్య గంగమ్మ ఒడికి తరలించారు.

వినాయకుడికి ఎస్పీ ప్రత్యేక పూజలు

మహబూబ్‌నగర్ , సెప్టెంబర్ 13 : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి బుధవారం ఎస్పీ జానకి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎస్పీని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ సీఐ ఎజాజ్, వన్‌టౌన్ సీఐ అప్పయ్య, ఎస్సీ కార్యాలయం సీఐ శివకుమార్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, మనో హల్, పాల్గొన్నారు.

మూసాపేట: ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నవాబ్‌పేట : పూజల్లో పాల్గొన్న భక్తులు

భూత్పూర్‌లో వినాయక మండపంలో యువకులు

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

• మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 11 : రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని తొలిపూజలు అందుకునే వినాయకుడును వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూగంజ్ నీలకంఠ మల్లికార్జున్‌స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీర హనుమాన్ యువజన సంఘం సభ్యులు శివశంకర్, హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాలమూరులో పూజలు చేస్తున్న ఎర్రశేఖర్

నేడు ఉత్తమ ఉపాధ్యాయ, విద్యార్థి ప్రతిభా పురస్కారాలు

మాట్లాడుతున్న ప్రభాకర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబరు 11 : జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ, విద్యార్థి ప్రతిభా పురస్కార అవార్డులు గురువారం అందజేయనున్నట్లు ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గురువారం ఉదయం 11గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్‌హాల్‌లో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా విద్యాశాఖ అధికారి రానున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారితోపాటు పదో తరగతి ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులకు అవార్డు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు మాధవి, రాంచందర్‌జీ, అంజిరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, ఖాజాపాషా, సురేందర్‌గౌడ్, హరినాథ్‌గౌడ్, అక్తర్ బేగం, రూపవతి, భానుప్రతాప్, మల్లికార్జున్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ధన్వాడలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

ధన్వాడ, సెప్టెంబర్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు వృత్తికి మంచిపేరు తీసుకురావాలని బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం గాయత్రి అన్నారు. బుధవారం ధన్వాడ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వెంకటయ్య, రూప, కల్పన, పారిజాత, అరుణ, జ్యోతిని ఆమె సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హోంగార్డుకు..

మరికల్, సెప్టెంబర్ 11 : మరికల్ పోలీస్ స్టేషన్‌లో మూడేండ్లుగా పనిచేస్తున్న హోంగార్డు సుశీలమ్మ నారాయణపేటకు బదిలీ అయ్యింది. బుధవారం ఎస్సై మురళి ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఎలయ్య తోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

జనరల్ దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలని

• జిల్లా దవాఖాన ఎదుట అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 11 : వరంగల్ ఎంజీఎం దవాఖానలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగినుమలతను గొలుసులతో కట్టేసి పాశవికంగా దాడి చేసిన యూనియన్ లీడర్ రాజమ్మను తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురేశ్ డిమాండ్ చేశారు. సుమలతపై దాడిని నిరసిస్తూ బుధవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన ఎదుట కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్, కాంట్రాక్టు కార్మికులు (ఏఐటీయూసీ) నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్‌యూనియన్ దవాఖాన అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి సతీశ్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కోటేశ్వర్‌రెడ్డి, కోశాధికారి బుచ్చన్న, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చెన్నయ్య, కార్యదర్శి నరసింహా, సీనియర్ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన కలెక్టర్

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), సెప్టెంబర్ 11 : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. బుధవారం కలెక్టర్ విజయేందిరబోయి ఎమ్మెల్యే స్వగ్రామమైన చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌కు వెళ్లి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని పరామర్శించారు. అదేవిధంగా ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఆదిత్యరెడ్డి, అశ్వత్థామరెడ్డి, కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేను కలిసి పరామర్శించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఊట్కూర్, సెప్టెంబర్ 11 : అధికవర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్దజట్రం గ్రామాన్ని సీపీఐ నాయకుల బృందం పంటలను పరిశీలించి అనంతరం రైతులను పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శివప్పగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

సహాయఫౌండేషన్ జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షుడిగా ఆదిత్యపరాశ్రీ

ఊట్కూర్, సెప్టెంబర్ 11 : సహాయ ఫౌండేషన్ జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షులుగా బిజ్వార్ అంబత్రయ త్రిశక్తిపీఠం పీఠాధిపతి ఆదిత్యపరాశ్రీ స్వామిని నియమించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు బుధవారం స్వామిజీని దర్శించుకుని నియామకపత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సునీల్, కుర్మయ్య, హన్మంతప్ప పాల్గొన్నారు.

పీడీఎఫ్ బియ్యం పట్టివేత

మరికల్, సెప్టెంబర్ 11 : మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యంను లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి మరికల్‌లో ఒక చోట ఉంచగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 17క్వింటాళ్ల 80కిలోల బియ్యాన్ని మరికల్‌కు చెందిన ఇంద్రజవద్ద ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు. అనంత